keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

గురువారం 06, ఏప్రిల్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## బొగ్గు గనుల ప్రైవేటీకరణకు తెరలేపిన

# మోడీ, కేసీఆర్

### బీజేపీ తెచ్చిన బిల్లుకు మద్దతు తెలిపిన బీఆర్ఎస్ ఎంపీలు

- సింగరేణి ఉద్యోగుల సంక్షేమాన్ని తుంగలో తొక్కిన బీఆర్ఎస్ ప్రభుత్వం
- ప్రైవేటీకరణ పేరుతో రిజర్వేషన్లకు మంగళం
- బీజేపీ, బీఆర్ఎస్‌లవి తెప్పు డైవర్షన్ పాలిటిక్స్
- ఎలాంటి అనుభవం లేని అరబిందో కంపెనీకి సింగరేణి మైనింగ్
- సింగరేణిని కాపాడాలని సీఎం కేసీఆర్‌కు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క బహిరంగ లేఖ

వనం నాగయ్య, కెరటం న్యూస్

దేశంలో ఉన్న 600 మైనింగ్ లను కోల్ ఇండియాగా ఏర్పాటు చేసి స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ వాటిని జాతీయం చేస్తే మాయమాటలతో అధికారంలోకి వచ్చిన మోడీ, కేసీఆర్‌లు బొగ్గు గనుల ప్రైవేటీకరణ కు తెరలేపా రని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా, జైపూర్ మండలం, ఇందారం గ్రామంలో ఉన్న ఓపెన్ కాస్ట్ మైనింగ్ ను పాదయాత్రలో భాగంగా ఆయన పరిశీలించారు. ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీనివాసును అడిగి ఇందారం వన్ ఎ ఓపెన్ కాస్ట్ మైనింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆ మైనింగ్ నిర్వహిస్తున్న సంస్థ వివరాలు, అందులో పనిచేస్తున్న సింగరేణి సంస్థ ఉద్యోగులు ఔట్సోర్సింగ్ ఏజెన్సీ ఉద్యోగులు, వారికి ఇస్తున్న వేతనాలు, ఉత్పత్తి అవుతున్న బొగ్గు, రవాణా గురించి అడిగి తెలుసుకొని తిరిగి తన పాదయాత్ర శిబిరం వద్దకు చేరుకున్నారు. సింగరేణి సంస్థలు కాపాడాలని సీఎం కేసీఆర్ కు రాసిన మూడు పేజీల బహిరంగ లేఖను విడుదల చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. దొంగలు దొంగలు కలిసి ఊళ్ళు పంచుకున్నట్లుగా బిఆర్ఎస్, బిజెపి పాలకులు కుమ్మకు అయ్యి బొగ్గు గనులను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకునే కుట్రకు తెర లేపారని మండిపడ్డారు. బొగ్గు గనులను ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేసేందుకు బిజెపి తీసుకువచ్చిన ఎంఎండి బిల్లుకు బిఆర్ఎస్ ఎంపీలు 2015-16 సంవత్సరములో సంపూర్ణ మద్దతు ఇచ్చారని అన్నారు. ఆ బిల్లు ప్రభావ ఫలితమే మిగతా 2లో..



## బండి సంజయ్‌పై చర్యలు

# తీసుకోవాల్సిందే

## ఎంపీగా సంజయ్ అనర్హుడు

- పరీక్ష పేపర్ లీకేజీ పక్కా ఆధారాలతోనే అరెస్టు
- మీడియా సమావేశంలో మంత్రి పువ్వాడ, ఎమ్మెల్సీ తాతామధు, ఎమ్మెల్యే సండ్ర

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

పదో తరగతి పేపర్ లీక్ ఘటనపై రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పందించారు. బీఆర్ఎస్ భవన్ నందు ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలిసి మాట్లాడారు. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్నికల కోసం బీజేపీ నేతలు ఇలాంటి కుట్రలు చేస్తున్నారనీ, సంజయ్ మీద కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమ్ లోక్ సభ స్పీకర్ చర్యలు మిగతా 2లో..

## ముదిగొండ మండలంలో

# కమల్‌రాజు పర్యటన

- జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులు
- చెక్కులు పంపిణీ

ముదిగొండ, కెరటం న్యూస్

బుధవారం నాడు జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు ముదిగొండ మండలంలో పర్యటించారు అందులో భాగంగా ముందుగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులు అర్పించారు అనంతరం మండలంలో రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి సిఫార్సు మేరకు లింగాల కమల్ రాజు గారి చొరవతో 13 మంది లబ్ధిదారులకు మంజూరు అయిన రూ. 5,31000/- లక్షల రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు అనంతరం అక్కడ నుండి మండలం లోని పమ్మి గ్రామానికి చేరుకొని గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు అలానే గ్రామంలో ఇటీవల



మిగతా 2లో..



# మే 7న తలసేమియా డే

- సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు, డాక్టర్ రాజేష్ గార్గే

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ప్రపంచ తలసేమియా దినోత్సవం ను పురస్కరించుకుని సంకల్ప వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మే 7న ఖమ్మం లో తలసేమియా మిగతా 2లో..

## అన్నింటా తెలంగాణ పట్ల

# కేంద్రం వివక్షే

- అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటులోనూ అదే తంతు
- ప్రజలు గమనిస్తున్నారు.. బుద్ధి చెప్పడం ఖాయం
- తెలంగాణా అభివృద్ధిని అడ్డుకుంటోన్న కేంద్రం
- కేంద్రంపై నామ నాగేశ్వరరావు మండిపాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5, కెరటం న్యూస్



అన్నింటా కేంద్ర ప్రభుత్వం తీవ్ర వివక్షతో తెలంగాణా అభివృద్ధిని అడుగడుగునా అడ్డుకుంటోందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మండిపడ్డారు. అన్ని రాష్ట్రాలతో సమానంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఎందుకు చూడడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. కొత్తగా దేశంలో అణు మిగతా 2లో..

## బొగ్గు గనుల ప్రైవేటీకరణకు తెరలేపిన

# మోడీ, కేసీఆర్

(మొదటిపేజీ తరువాయి..)

బొగ్గు గనులు ప్రైవేటు వ్యక్తుల గుప్పిట్లోకి వెళ్తున్నాయని వివరించారు. రాజకీయ పబ్బం గడుపుకునేందుకు ఉద్యమ సమయంలో సింగరేణిలో ఓపెన్ కాస్ట్ పేలుళ్లు ఉండవన్న కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేట్ వ్యక్తుల లాభాల కోసం ఓపెన్ కాస్ట్ మైనింగ్లను ఆంధ్ర బడా బాబుల కంపెనీలకు ధారా దత్తం చేస్తున్నాడని దుయ్యబట్టారు. సకలజనుల సమ్మె చేసిన సింగరేణి ఉద్యోగులు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కొలువులు కోల్పోయి రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1.05లక్షల ఉద్యోగాలు ఉన్న సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ చేయడం వల్ల 60 వేల మంది స్థానిక ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారని వివరించారు. మన కొలువులు మనకే, మన సంపద మనకే, వనరులు మనకే అన్న తెలంగాణ ఉద్యమ నినాదాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం బొగ్గుబాయిలో బొంద పెట్టిందని ధ్వజమెత్తారు. బొగ్గు గనులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం వల్ల కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. సింగరేణి కాలరీస్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు ఇచ్చే వేతనాలు, ఔట్సోర్సింగ్ ఏజెన్సీ లో పనిచేసే ఉద్యోగులకు ఇచ్చే వేతనాల మధ్యన భారీ వ్యత్యాసం ఉందన్నారు. సింగరేణి కార్మికుల ఉద్యోగుల సంక్షేమాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం తుంగలో తొక్కుతుందని మండిపడ్డారు. సింగరేణి ప్రైవేటీకరణ ద్వారా ఎస్సీ, ఎస్టీలకు వారి రిజర్వేషన్ల ప్రకారం అందాల్సిన ఉద్యోగాలు దక్కడం లేదన్నారు. ప్రైవేటీకరణ పేరుతో రిజర్వేషన్లను పూర్తిగా తొలగించే కుట్రకు పాలకులు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణికి ఇవ్వాల్సిన మైనింగ్ ను అరబిందో కంపెనీ వారికి అప్పగించడం దురదృష్టకరమన్నారు. మైనింగ్ లో ఎలాంటి అనుభవం లేనటువంటి అరబిందో కంపెనీకి సింగిల్ బిడ్ లో అప్పగించడంపై సమగ్రంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

### బీఆర్ఎస్,బీజేపీవి తప్పుడు డైవర్షన్ పాలిటిక్స్..

రాష్ట్ర ప్రజల సమస్యలు బయటకు రాకుండా, ప్రశ్నపత్రాల లీకేజీకి సంబంధించిన వాస్తవ విషయాలు బయటకు రాకుండా బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు తెఫ్ట్ డైవర్షన్ పాలిటిక్స్ తో దోబూచులాట ఆడుతూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రశ్నపత్రాల లీకేజీ నుంచి ప్రజలను పక్కదారి పట్టించడానికి ఉద్దేశపూర్వకంగానే అర్ధరాత్రి బండి సంజయ్ అరెస్టు నాటకానికి బిఆర్ఎస్ ప్రభుత్వం తీరలేపిందని విమర్శించారు. ప్రశ్నపత్రాల లీకేజీ తో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పకుండా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. దోపిడి దొంగల చేతుల్లో నలిగిపోకుండా తమ భవిష్యత్తు కోసం విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చేసే పోరాటానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని తెలిపారు.

## హైకోర్టు ఉత్తర్వులను వక్రీకరిస్తూ

# తప్పుడు ప్రచారం చేస్తున్న ఏలూరి శ్రీనివాసరావు

### టీఎన్జీఓస్ అధ్యక్షులు అఫ్జల్ హసన్ ధ్వజం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

సాక్షాత్తూ రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను బే ఖాతరు చేస్తూ, తప్పుడు ప్రచారం చేస్తూ టీఎన్జీవో హౌజింగ్ సొసైటీ మాజీ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ఏకంగా కోర్టు దిక్కరణకు పాల్పడుతున్నాడని టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ ఖండించారు. ఏలూరి శ్రీనివాస రావు చేస్తున్న ప్రచారానికి వ్యతిరేకిస్తూ మంగళవారం అఫ్జల్ హసన్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన విడుదల చేసిన ప్రెస్ నోట్ వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ది.04.04.2023 టీఎన్జీవో హౌజింగ్ సొసైటీ మాజీ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు వాట్సాప్, సోషల్ మీడియా లో హైకోర్టు ఉత్తర్వులను వక్రీకరిస్తూ పెట్టిన మెసేజ్ కు ఖండన

1).కేసు నెంబర్ 8929/2023 ది.31.03.2023 న హైకోర్టు వారు ఇచ్చిన ఉత్తర్వులలో ఎక్కడ టీఎన్జీవో హౌజ్ బిల్డింగ్ సొసైటీకి నియమించిన పర్సన్ ఇంచార్జీ ని తొలగించమని కానీ, సొసైటీకి వెంటనే ఎలక్షన్ జరిపించమని కానీ గౌరవ హైకోర్టు ఎక్కడ చెప్పలేదు.చట్ట ప్రకారం పర్సన్ ఇంచార్జ్ పాలసీ నిర్ణయాలు తీసుకోకూడదని మరియు నిధులు విడుదల చేయరాదని మాత్రమే చెప్పింది.సొసైటీ నిధులకు సంబంధించి మాజీ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మొత్తం నిధులను తానే స్వాహా చేసి సొసైటీలో ఎటువంటి నిధులు లేవని ది.13.03.2023న జరిగిన జనరల్ బాడీ సమావేశంలో తానే స్వయంగా చెప్పి ఈరోజు సోషల్ మీడియాలో బూటకపు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం...?

2). సొసైటీ సహకార సంఘ చట్ట ప్రకారం టీ ఎన్ జీ ఓ స్ కోసం రిజిస్ట్రేషన్ చేసిన సొసైటీ లో కేవలం టీఎన్జీవోలు మాత్రమే సొసైటీలో సభ్యులుగా ఉండాలనే నిబంధన స్పష్టంగా ఉన్నప్పటికీ చట్టవిరుద్ధంగా బైలా సవరణ చేసి సహకార శాఖ నిబంధనలకు విరుద్ధంగా టీఎన్జీవోలు కానీ



యూనిఫామ్ సర్వీస్,గెజిటెడ్ అధికారులను సభ్యులుగా చేర్పించి వారికి ప్లాట్లు ఇస్తానని ఆశ చూపించి ఒక్కొక్క ప్రాథమిక సభ్యుడిని లక్షలాది రూపాయలు తీసుకుని 2086 మంది కొత్త సుభ్యుల వద్ద నించి కోట్లాది రూపాయలు మింగేసిన విషయమై ది.05.03.2021న డిసిఓ చట్ట విరుద్ధంగా చేసిన బైలా సవరణను రద్దు చేస్తూ 2016 వ సంవత్సరం నుంచి సభ్యులుగా చేర్చుకున్న 2086 మందిని తీసివేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.ఈ ఉత్తర్వులను రద్దు చేయాల్సిందిగా మాజీ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు కేసు నెంబర్ 7291/2021న ద్వారా హైకోర్టును ఆశ్రయించారు.ఈ కేసు లో కోర్ట్ ఇప్పటి వరకు ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదు.కేవలం మీరు మింగిన నిధులు రికవరీ చేయడానికి ఇచ్చే సర్ ఛార్జ్ ఆర్డర్ ను మాత్రమే తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ 7291/2021 మరియు 13724/2021 ఆర్డర్ ఇచ్చినారు. దీనిని కూడా వక్రీకరిస్తూ దీనిపై "స్టే" ఉన్నదని అబద్ధపు ప్రచారాలు చేస్తూ,ఉద్యోగులను మోసాగిస్తున్న ఏలూరిపై క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతోంది...

3.సొసైటీ రెన్యూవల్ ప్రోపోజల్స్ ను రిజక్ట్ చేసిన విషయమై కేసు నెంబర్ 271/2021 లో కూడా హైకోర్టు వారు సొసైటీని రెన్యూవల్ చేయమని ఎటువంటి ఉత్తర్వులు ఇవ్వలేదు.ప్రపోజల్ను రిజక్ట్ చేసిన ఉత్తర్వులను తాత్కాలికంగా నిలుపుదల చేసినారు.

## బండి సంజయ్‌పై చర్యలు

# తీసుకోవాల్సిందే

(మొదటిపేజీ తరువాయి..)

తీసుకోవాలన్నారు. బండి సంజయ్ సభ్యత్వం పై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగులు ఒక సారి ఆలోచించాలని, బీజేపీ, కాంగ్రెస్ల కారణంగా రాష్ట్రం భ్రష్టు పడుతోందన్నారు. ఇలాంటి పార్టీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. బండి సంజయ్ పై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర పెద్దల డైరెక్షన్ తో బండి సంజయ్ తెలంగాణ యువతకు ద్రోహం చేస్తున్నారని అన్నారు. ఎన్నికల సంవత్సరం కావడంతోనే తెలంగాణలో బీజేపీ వికృతచేష్టాలు చేస్తుందన్నారు. రాష్ట్ర బీజేపీ నాయకులు మరింత దిగజారిపోయి రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. 10వ తరగతి పేపర్ లీక్ సూత్రదారి బీజేపీ బండి సంజయ్ అని స్పష్టం చేశారు. అందుకు గాను అన్ని రకాల ఆధారాలు లభించాయని అన్నారు. లక్షల మంది పిల్లలు భవిష్యత్తు, వారి తల్లి తండ్రుల ఎంత బాధపడతారు అని కనీస బాధ్యత లేకుండా బండి సంజయ్ ప్రవర్తించాడని మండి పడ్డారు. కేసిఆర్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే బీజేపీ ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రశాంత్ అనే వ్యక్తి బండి సంజయ్ కి ఫోటో తీసిన పేపర్ ఫోన్లో పంపినట్లు స్పష్టం అవుతుందన్నారు. పరీక్ష మొదలైన 15 నిమిషాల్లోనే బండి సంజయ్ కు ప్రశాంత్ ద్వారా వచ్చిందన్నారు. బండి సంజయ్, బీజేపీ వాళ్ళతో ప్రశాంత్ 140 సార్లు ఫోన్లో మాట్లాడిండన్నారు. వాళ్లే ఉద్దేశ పూర్వకంగా లీక్ చేస్తారు. వాళ్లే మీడియాకి పంపిస్తారనీ ప్రజలు ఈ మోసాన్ని గుర్తించాలన్నారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.. పైశాచిక కుట్రతో బీజేపీ నేతలు వ్యవహరిస్తున్నారని అన్నారు. బీజేపీవి చూడటానికి దేశభక్తి నినాదాలు.. అసలు విషయం కుట్రలకు పాలడడమేనని, ఇది ఎంత వరకు సమంజసమన్నారు. రాహుల్ పై రెండు రోజుల్లో చర్యలు తీసుకున్న స్పీకర్ సంజయ్ లాంటి నేతల గురించి ఆలోచించాలన్నారు. సంజయ్ ని బీజేపీ అధ్యక్షుడు గా కొనసాగించాలో లేదో కూడా వారే నిర్ణయం తీసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ తాత మధు మాట్లాడుతూ బండి సంజయ్ ఎంపీగా కొనసాగేందుకు అనర్హుడని ధ్వజమెత్తారు. బీజేపీ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలనీ, విద్యార్థుల జీవితాలను నాశనం చెయ్యడమేనా దేశ భక్తి అని ఘాటుగా ప్రశ్నించారు.

# మే 7న తలసేమియా డే...

(మొదటిపేజీ తరువాయి..)

డే నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు, ప్రముఖ రేడియాలజిస్ట్ డాక్టర్ రాజేష్ గార్గే ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం నాలుగు వారాల ముందు నుండే పలు కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నెల 7న సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని రితన్య ఆసుపత్రిలో గల డేకేర్ సెంటర్లో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వారానికి ఒక కార్యక్రమం చొప్పున చిన్నారులకు మందుల పంపిణీ, తలసేమియాపై అవగాహన, చిన్నారులకు ఆటల పోటీలు, డ్రాయింగ్ కాంపిటీషన్, ఎస్సేరైటింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తలసేమియాను నిర్మూలించడం, వ్యాది బారిన పడిన పిల్లలను రక్షించడమే లక్ష్యంగా ఏర్పడిన తమ సంస్థ ఇప్పటికే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తుందన్నారు. తలసేమియా డేకు నెల రోజుల ముందు నుండి వ్యాది పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 7న శుక్రవారం నిర్వహించే రక్తదాన శిబిరంలో దాతలు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారులకు రక్తదానం చేయాలని కోరారు.

# అన్నింటా తెలంగాణ పట్ల కేంద్రం వివక్షే

(మొదటిపేజీ తరువాయి..)

రియాక్టర్లు నెలకొల్పే విషయంలో కూడా కేంద్రం తెలంగాణ పట్ల మళ్ళీ కుట్ర పూరితంగా వ్యవహరించిందని ధ్వజమెత్తారు. తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఇలా అభివృద్ధికి అడ్డు తగులుతున్నారని నామ అన్నారు. లోక్ సభలో అణు రియాక్టర్లు గురించి కేంద్రాన్ని వివరాలు కోరితే బుధవారం కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారని, అది చూసి ఆశ్చర్యపోయామని అన్నారు. దేశంలో ఎక్కడైనా కొత్తగా అణు విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారా? అని ప్రశ్నించడంతో పాటు దేశంలో అణు విద్యుత్ ఉత్పత్తి వివరాలు కోరగా, కేంద్రం స్పందించి, వివరాలు ఇచ్చిందని నామ పేర్కొన్నారు. దేశంలోని అణు విద్యుత్ కేంద్రాల ద్వారా ఉత్పత్తి చేయబడుతున్న అణు విద్యుత్ దేశంలోని మొత్తం విద్యుత్ లో ఎంత శాతమని నామ ప్రశ్నించారు. పరమాణు వనరుల నుంచి విద్యుత్ ఉత్పత్తిని మరింతగా పెంచాలని కేంద్రం చూస్తుందా? అని ప్రశ్నించారు. కొత్త కేంద్రాలకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు లిఖితపూర్వకంగా చెప్పిన కేంద్రం తెలంగాణ విషయంలో మళ్ళీ మొండిచేయి చూపించిందని నామ పేర్కొన్నారు. కొత్తగా గుజరాత్, కర్నాటక, హర్యానా, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం తో పాటు పరిపాలన పరమైన ఆమోదం తెలిపి, ఆర్థిక వనరులు మంజూరు చేయడం కూడా జరిగిందని నామ పేర్కొన్నారు. ఆ రాష్ట్రాలన్నీ గుర్తున్న కేంద్రానికి తెలంగాణ ఎందుకు కనపడలేదని నామ ప్రశ్నించారు. ప్రస్థుతం ఉన్న వాటి సామర్థ్యాన్ని 2031 నాటికి 6780 మెగావాట్ల నుంచి 22480 మెగావాట్లకు పెంచేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పిన కేంద్రం తెలంగాణాను ఎందుకు విస్మరించిందన్నారు. కేంద్రం అనుసరిస్తున్న కక్షపూరిత విధానాలను ప్రజలు జాగ్రత్తగా గమనిస్తూనే ఉన్నారని, రానున్న కాలంలో తగిన గుణపాఠం నేర్పడం ఖాయమని నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాల్సిన కేంద్రం ఈ విధంగా వ్యత్యాసాలు చూపించడమేమిటని నామ పేర్కొన్నారు.కాగా 2021 -22లో అణు రియాక్టర్లు ద్వారా 47112 మిలియన్ల యూనిట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేశాయని, ఇది దేశంలో ఉత్పత్తి చేయబడిన విద్యుత్ లో 3.15 శాతముంటుందని కేంద్రం వెల్లడించిందని నామ నాగేశ్వరరావు తెలిపారు.

# ముదిగొండ మండలంలో

## కమల్‌రాజు పర్యటన

(మొదటిపేజీ తరువాయి..)

మరణించిన వడ్డే అచ్యుత్ రావు గారు, కాస్తాల వీరబాబు గారు, చిన్నపొంగు అంజలి కుటుంబ సభ్యులను వారి ఇళ్లకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకుని పరామర్శించారు ఈ కార్యక్రమాల్లో మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఈరోజు భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డా.బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా ప్రభుత్వ %ాజ% బాలురవసతి గృహం (బి) ఖమ్మం నందు వారి చిత్రపటానికి పూలమాల అలంకరించి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వసతిగృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించడం జరిగింది. వారు అనేక ఇబ్బందులు పడుతూ రాజకీయంగా భారత ఉప ప్రధాని పదవిని చేపట్టడం, అదేవిధంగా ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాల అభ్యున్నతికి తన జీవితకాలంలో ఎంతో కృషి చేశారని కొనియాడటం జరిగింది. వారి కృషి ఫలితంగా ఎస్సీ, ఎస్టీ, సామాజిక వర్గాలు రాజకీయంగా, ఉద్యోగ పరంగా, ఎంతో ఉన్నత స్థానానికి ఎదిగారని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వసతి గృహ నాలుగవ తరగతి సిబ్బంది మాన్సింగ్, వెంకన్న, నరేష్, తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రావు: కేవీపీఎస్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: భారతదేశంలో ఉన్న కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త రాజకీయ వేత్త బాబు జగ్జీవన్ రావ్ అని కెవిపిఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్ అన్నారు .బాబు జగ్జీవన్ రావ్ 115వ జయంతి సందర్భంగా ఖమ్మం లో ఫోటో కు పూలమాల వేసి మాట్లాడారు. బీహార్ రాష్ట్రం లోని వెనకబడిన కులంలో జన్మించిన బాబు జగ్జీవన్ రావ్ తాను స్వయంగా కుల వివక్షను ఎదుర్కొన్నారని అన్నారు పాఠశాలలో హిందువులకు ముస్లింలకు వేరువేరుగా త్రాగు నీటి కుండలను ఏర్పాటు చేసిన పాఠశాల ప్రిన్సిపల్ బాబు జగ్జీవన్ రావు హిందువుల కోసం కేటాయించిన కుండలో నీరు తాగినందుకు మందలించి వెనుకబడిన వర్గాలకు మరొక కుండను ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ పాఠశాల స్థాయిలోనే మూడో కుండను పగలగొట్టి అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్ల సాగర్, బోనకల్ మాజీ ఎంపీపీ కొమ్ము శ్రీనివాసరావు, మట్టి దుర్గాప్రసాద్, నందిపాటి పావని, జరుపుతుల కిరణ్ కుమార్ , గుమ్మడి బిక్షం, బానోతు నాగవీర సాయి, మర్రి బాబురావు మర్రి విజయ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో

వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి: ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండల కేంద్రంలోని కాంగ్రె స్ పార్టీ కార్యాలయంలో బుధవారం టీపీసీసీ సభ్యులు వైరా నియోజకవర్గ ఇంచార్జ్ మాళోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యం లో బాబు జగ్జీవన్ రామ్.116వ జయంతి వేడుకలు ఘనం గా నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, సమ సమాజ స్థాపనకై కృషిచేసిన నిత్యకృషివలుడు, మూడు దశాబ్దాలు కేంద్రమం త్రిగా విశేష సేవలందించిన తొలి దళిత నాయకుడు, తొలి ఉపప్రధాని, మచ్చలేని నిస్వార్థ నాయకునిగా భారతవనిలో చెరగని ముద్రవేసుకున్న ప్రజానాయకులు డా.బాబు జగ్జీవన్ రామ్ గారని కొనియాడారు. ఈ కార్యక్రమం మండల ప్రెసిడెంట్ బొడ్డు కృష్ణ య్య, ఉపాధ్యక్షులు. లచ్చునాయక్, చాపలమడుగు నరసిం హారావు, తాళ్లూరి అచ్చయ్య, మంద బాబు, బానోత్ బాబు, భూక్యా హుస్సేన్, గుగులోత్ నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు, సోను, వెంకట్, బానోత్ రత్న, కేలోత్ జామ్లా, కెలోత్ బాలు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో..

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్: భారత మాజీ ఉపప్రధాని,దళితబిడ్డ స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతిని పురస్కరిం చుకొని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో మంగళవారం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు అనంతరం వారు మాట్లాడుతూ.... బీహార్ రా ష్ట్రంలో దళిత వర్గం నుంచి వచ్చిన స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప స్వాతంత్ర సమర యోధుడు, సంఘసంస్కర్త అన్నారు. నగర కాం గ్రెస్ కమిటీ అధ్యక్షులు ఖమ్మం ని యోజకవర్గ పిసిసి సభ్యులు మహ్మద్ జావేద్ మాట్లాడుతూ.. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సామాజిక సమాన త్వంలో భాగంగా 1935 లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన అల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించారని గ్రామీణ కార్మిక ఉద్య మాన్ని నిర్వహిచారన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర మైనారిటీ నాయ కులు బి యచ్ రబ్బాని, జిల్లా ఐఎన్ టీయూసీ అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా మైనారిటి అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న గారు,నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు దుద్దుకూరి వెంక టేశ్వర్లు, మలిదు వెంకటేశ్వర్లు, లాకావత్ సైదులు నాయక్ గారు,పల్లెబోయిన భారతిచంద్రం, మద్ది వీరారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా బాలాజీ నాయక్, కళ్లెం వెంకట రెడ్డి, ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవి కుమార్, నగర ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్, నగర ఓబిసి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర సేవాదళ్ అధ్య క్షులు సయ్యద్ గౌస్, మాజీ కౌన్సిలర్ పాల కుర్తి నాగేశ్వర రావు, భోజడ్ల సత్యనారాయణ, నూకారాపు వెంకటేశ్వరరావు, కాళింగ కనకరాజు, దాసరి పూర్ణ చంద్, కొట్టెముక్కల నాగేశ్వరరావు, జహీర్, సాదే శంకర్, తూము లూరి లక్ష్మినర సింహ రావు, గడ్డికొప్పుల ఆనందరావు, తలారి నాగభూ షణం, శ్రీశైలం, కందుకూరి వెంకటనారాయణ, చింతపల్లి రామయ్య, రజీ, బండి నాగేశ్వరరావు, యడవల్లి నాగరాజు, జోనాబోయిన పాపయ్య పాల్గొన్నారు.





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: స్థానిక పూలే ప్రాంగ ణంలో బిసి, ఎస్సి, ఎస్టీ మైనారిటీ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు, కన్వీనర్ గుంతేటి వీరభద్రయ్యలు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర్య సమరయో ధుడు అయినటువంటి బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ రం గంలో మంత్రిగా పనిచేస్తున్న కాలములో విప్లవాత్మక మార్పు లను తీసుకువచ్చారు. రక్షణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు బంగ్లాదేశ్ విముక్తి కోసం పాటుబడినటువంటి గొప్ప రాజకీయ దురందరుడు. ఆయన ఆశయ సాధన కోసం అందరూ తమ శక్తి వంచన లేకుండా పోరాటాలు చేసి రాజ్యాధికారమనే అంతిమ లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్స్ పెరుగు వెంకట రమణా యాదవ్, బచ్చల పద్మ చారి హనుమంతరావు, బాసటి వల్లెపు సోమరాజ్, బత్తిన మధు గౌడ్, మాల మహానాడు నాయ కులు దాసరి శ్రీనివాస్, గాదరి బాబు, ఎస్కే నజీమా, ఎస్కే మస్తాన్, జల్లిపల్లి సైదులు, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు శ్రీనివాస్ నాయక్, రాంబాబు నాయక్, శ్రీమతి ఉపేంద్ర నాయక్, రమేష్ నాయక్, దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ నాయక్, కిరణ్ నాయక్, నాగేష్ నాయక్, రాంబాబు నాయక్, ఆంజనేయులు నాయుడు, ఎల్ ఎస్ రావు ముదిరాజ్, వినోద్ నాయక్, నరసింహారావు, ప్రణయ్, గోపి, అన్వేష్ పాల్గొన్నారు.

## బిఆర్‌యస్ జిల్లా కార్యాలయంలో..

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని ఖమ్మం తెలంగాణ భవన్ నందు వారి చిత్రపటానికి పూలమాల ధరించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు ఉప్పల వెంకట రమణ, బొమ్మెర రామ్మూర్తి మరియు మద్దెల విజయ్ ప్రసంగించారు. బాబు జగ్జీవన్ రామ్ గారి యొక్క ఆశయ స్ఫూర్తి మరియు దేశానికి చేసిన సేవలను స్మరిస్తూ, ఆలానే ఈనాడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు కూడా తెలంగాణా లో అన్ని వర్గాలకు సమన్యాయం కలిపిస్తు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. అందరూ ఏక కంఠం తో బాబు జగ్జీవన్ రామ్ గారి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమం లో డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, మందడపు శంకర రావు, లింగనబోయిన సతీష్, అసిఫ్ అహ్మద్, బురాన్, నాగుల్ మీర, దరిపల్లి వీరబాబు, రాజేష్, వంశీ, గొట్టిముక్కల శ్రీనివాస్, చావా శ్రీనివాస రావు, రహీమ్, కేవీ, చేరుకుమల్లి రవి, హుస్సేన్, మీర్జా రోషన్ బెయిగ్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నగర పార్టీ ఆధ్వర్యంలో..

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: వేడుకలు బీఅర్ఎస్ నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు ,నగర మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగ భూషయ్య, సుడా ఛైర్మెన్ బచ్చు విజయ్ కుమార్,పగడాల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బుర్రి వెంకట్,రాపర్తి శరత్, గజ్జల వెంకన్న , కన్నం ప్రసన్న కృష్ణ , ఎస్సీ సెల్ నాయకులు హెచ్ ప్రసాద్, ఆరెంపుల్ల వీరభద్రం,కంచర్ల దయాకర్,మాతంగి అనిల్ కుమార్, నెమలి కిషోర్ ,కుమార్,పిడతల రామ్మూర్తి,నామవరపు సతీష్,ఎడవెల్లి బిక్షం, యం.డి షమ్ముషుద్దిన్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో..

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: స్వాతంత్ర్య భారతదేశంలో స్వేచ్ఛా,సమానత్వం కోసం, సామాజిక వివక్షత నిర్మూలన కోసం,అవిశ్రాంతంగా పోరాడిన యోధుడు స్వశక్తితో ఎదిగి చట్టసభలలో అణగారిన వర్గాల గొంతుక వినిపించిన భారత మాజీ ఉప ప్రధానమంత్రి స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం డిపో కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం ఖమ్మంలోని సిహెచ్.వి.రామయ్య స్మారక భవనం వద్ద సిరిపురపు సీతారామయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి,రీజియన్ సహాయ కార్యదర్శి మల్లికాంబలు స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేయగా,కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ పూలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పుల్లయ్య,డిపో కార్యదర్శి గుండు మాధవరావు నాయకులు పగిళ్లపల్లి నరసింహారావు, గుగ్గిళ్ళ రోశయ్య,షేక్ నసీరుద్దీన్,కే.సంధ్య,ఏసోబు, బీవీలు, బుగ్గవీటి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.










# బండి సంజయ్ దిష్టి బొమ్మ దహనం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్రంపై కక్ష్య గట్టిన కేంద్రం ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వన్ని బదనాం చేయాలని చూస్తోందని దాన్ని సాగనివ్వమని ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ ధ్వజమెత్తారు. ప్రశ్నా పత్రల లీకేజీల పై రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టి ఇల్లందు సర్కిల్ నందు శ్రేణులు పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతూ బండి సంజయ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ కూడా తెలంగాణలో ఈ విధంగా పేపర్ లీకేజీలు ఘటనలు జరగలేదని, ఎన్నికల సమయం సమీపిస్తుండటంతో తెలంగాణలో ఏదో ఒక అలజడి సృష్టించి, రాజకీయ లబ్ధి పొందాలని బిజెపి చూస్తుంది బిజెపి చూస్తుందని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర బీజేపీ నేతలు తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రశ్నాపత్రాల లికేజి అంశంపై ఆ పార్టీ సానుభూతిపరుల కుట్ర కోణంపై నిష్పక్షపాత దర్యాప్తు కొనసాగుతోందని, దోషులు ఎంతటి వారైనా ప్రభుత్వం వదిలే ప్రసక్తే లేదని అన్నారు. మొన్నటి వరకు కులాలు, మతాలు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుకున్న బిజెపి నేడు ప్రశ్నా పత్రాల లీకులు చేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయలని చూస్తుంది అని అన్నారు. మేయర్ నీరజ గారు, సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్,



పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, బుడిగం శ్రీనివాస్, రాపర్తి శరత్, కూరాకుల వల్లరాజు, కన్నం ప్రసన్న, దండా జ్యోతి రెడ్డి, మోతారపు శ్రావణిసుధాకర్, మదూరి ప్రసాద్, చిరుమామిళ్ల నాగేశ్వరరావు, దాదే అమృతమ్మ, మందడపు లక్ష్మి, బిసి సెల్ ప్రెసిడెంట్ మేకల సుగుణ రావు, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ వాంకుడోత్ సురేష్ , కిషన్ నాయక్, మహిళా అధ్యక్షురాలు తన్నీరు శోభారాణి, ఎస్సి సెల్ ప్రెసిడెంట్ తోగరు భాస్కర్, షకీన, తొట్టి కొమరయ్య, అబ్బాస్, తమ్మిశెట్టి పరుశురాం, కెసిఆర్ టవర్స్ రహీం, శివ, ఆరంపుల చిన్నం మల్లేశం, మోతే కుమార్, వీరభద్రం, నెమలి కిషోర్, వీరేందర్ గౌడ్, బోజెడ్ల రామ్మోహన్, బాలిని శ్రీనివాస్, చిలకల వెంకటనరసయ్య, మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## శ్రీ రామకృష్ణ విద్యాలయంలో

# 'బలగం కోమరయ్య'కు ఘన సత్కారం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ప్రతి ఒక్కరి నోట పలుకుతూ ప్రశంసలు అందుకుంటున్న సినిమా బలగం. చిన్న సినిమా అయినా అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటున్న విశయం మనందరికీ తెలిసిన విషయమే. బలగం చలనచిత్రం మొత్తం కోమరయ్య అనే పాత్ర చుట్టూ తిరగటం ఆ పాత్ర లో నటించిన శ్రీ కేతిరెడ్డి సుధాకర్ రెడ్డి కి మంచి గుర్తింపుని తెచ్చి పెట్టినది. కోమరయ్య పాత్ర లో వదిగిపోయి నటించి అందరిని మెప్పించిన సుధాకర్ రెడ్డిని స్థానిక గుత్తాలబజార్ లోని శ్రీ రామకృష్ణ విద్యాలయంకు ఆహ్వానించి ఘనంగా సకతరించారు. కేతిరెడ్డి సుధాకర్ రెడ్డి ఎన్నో సంవత్సరాలు శ్రీ సరస్వతి శిశుమందిరంలో ఆచార్యునిగా, ప్రధానాచార్యునిగా పని చేస్తూ, రంఘస్టల ప్రముఖగా వ్యవహరించారు. అపపిటినుంచి ఎందరినో కళారంగానికి పరిచయం చేశారు . వారిని ఇలా మా పాఠశాలకు ఆహ్వానించి సత్కరించుకోవటం చాలా ఆనందం గా ఉన్నది అని పాఠశాల అద్యక్షులు డాక్టర్. జి. వి . తెలిపారు . అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇలా తాను పనిచేసిన శిశుమందిరాలకు తిరిగి ముఖ్య అతిదిగా రావటం , అందరితో ఆనందం పంచుకోవటం చాలా బాగుంది అన్నారు . సమాజం లో నేర ప్రవృత్తి తగ్గాలి అన్నా , పిల్లలలో సంస్కారాలు అభివృద్ధి కావాలన్నా , పిల్లలలో పెద్దల పట్ల గౌరవ మర్యాదలు పెరగాలన్నా శిశుమందిరాలు చాలా ముఖ్యం అని అన్నారు. అటువంటి శిశుమందిరాలలో ఒక్కటైన శ్రీ రామకృష్ణ విద్యాలయంకు రావటం చాలా సంతోషంగా ఉన్నది అన్నారు. పాఠశాల ప్రధానాచార్యులు సంతోషా గౌతం మాట్లాడుతూ తమ శ్రీ సరస్వతీ విద్యాపీఠం లో ఆచార్యునిగా ఎందరికో మార్గ నిర్దేశం చేసి , మరేందరికో రంఘస్టల ప్రముఖ గా కళామ్మ తల్లిని పరిచయం చేసి ఈ రోజు ప్రపంచ స్థాయి ప్రశంసలు అందుకున్న కేతిరెడ్డి సుధాకర్ రెడ్డిని ఇలా సత్కరించుకోవటం ఎందరికో స్ఫూర్తి దాయకంగా ఉంటుంది అని అన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల అద్యక్షులు డాక్టర్. జి. వి ., సెక్రెటరీ ఎన్. శ్రీనివాస రావు , సైక్షనిక్ ప్రముఖ్ కృష్ణ మూర్తి , విభాగ కార్యదర్శి సుబ్బారావు , అద్వకేట్ తిరుమలరావు , సంపర్క్ కార్యదర్శి కర్లపాటి సురేష్ కమిటీ సభ్యులు , పాఠశాల బోదన బోదనేతర సిబ్బంది , పిల్లలు , పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు .

# గ్రామ ప్రజల చిరకాల స్వప్నం సాకారం

## సర్పంచ్ కాళంగి లలిత, ఎంపీటీసి ఓర్సు వీరభద్రం - నూతన రేషన్ షాపు ప్రారంభం



నన్నక కోటయ్య, కెరటం న్యూస్

మండల పరిధిలోని గాంధీనగర్ కాలని గ్రామంలో గ్రామ పంచాయతీ ఆఫీసు నందు గ్రామ సర్పంచ్ కాళంగి లలిత ముఖ్య అతిథిగా పాల్గొని నూతన రేషన్ షాపు ఓపెనింగ్ చేశారు. సర్పంచ్ తో పాటు పందిళ్లపల్లి ఎం పీ టీ సి ఓర్సు వీరభద్రం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ తూనికిపాటి కళావతి సంయుక్తంగా రిబ్బన్ కటింగ్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఇరవై ఆరు సంవత్సరాల క్రితం



గ్రామం ఏర్పాటు అయినది. ఇట్టి గ్రామంలో ప్రజలు రేషన్ కోసం సుమారు మూడు కిలమీటర్ల దూరం నడచి రేషన్ తీసుకోవడం జరిగేది. లబ్ధదారులకు చాలా ఇబ్బందులు జరిగేవి. ప్రభుత్వం మంచి ఆలోచన వలన గ్రామంలో రేషన్ షాపు ఏర్పాటు కావడం అనందించవలసిన అవశ్యకత వున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వేసాల. నాగరాజు రేషన్ డీలర్ మఱ్రి. శ్రావణి షేక్ ఖాసిం కాళంగి దేవిడ్ కూరపాటి. రాము షేక్ వజీర్ బాయ్ కళంగి. ఏసుడసు వెంగలదాసు. వెంకటేశ్వర్లు మఱ్రి. ప్రకాశ్ పిట్టల. రవికిరణ్ పప్పుల రామారావు చికుల వరదా రెడ్డి దేవళ్ల సతీష్ హుస్సేన్ బీ కోటి లక్ష్మీ గురవయ్య దుమాల రవీందర్ కోసూరి వీరబాబు లలిత తదితరులు పాల్గొన్నారు.

# భార్య మందలించిందని భర్త ఆత్మహత్య

కారేపల్లి, కెరటం న్యూస్

వచ్చిన పెన్షన్ డబ్బులు ఇంట్లో ఇవ్వకుండా మద్యం సేవించడం ఎమిటి అంటు భర్తను బార్య నిలతీసింది. ఇది అవమానంగా భావించిన భర్త ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధిలోని పేరుపల్లి గ్రామంలో జరిగింది. పోలీసులు కథనం ప్రకారం పేరుపల్లి గ్రామానికి చెందిన బూడిద దానయ్య (68) ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ డబ్బులు డ్రాచేసుకుని మంగళవారం రాత్రి అతిగా మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. దానయ్య వరలక్ష్మి ఇలా మద్యం సేవిస్తే ఎలా సూనితంగా మందలించింది. దీంతో అవమానంగా బావించిన దానయ్య ఇంట్లోనే రేకుల ఇంట్లో లుంగితో దూలానికి ఉరివేసుకుని ఆత్మహత్యచేసుకున్నాడు. మృతుడు కుమారుడు రవి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామారావు తెలిపారు.

# భువనగిరి పకీరయ్య నిబద్ధతగల కమ్యూనిస్టు

## సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

అనారోగ్యంతో మరణించిన కామ్రేడ్ బోనగిరి పకీరయ్య నిబద్ధత గల కమ్యూనిస్టు, ఆదర్శ జీవి అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక 46వ డివిజన్ పరిధిలో నివాసం ఉంటున్న భువనగిరి పకీరయ్య గారు ఈరోజు వయోభారం రీత్యా అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ సందర్భంగా వారి భౌతిక కాయాన్ని నున్నా సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి తరం కమ్యూనిస్టుల నుండి నేటి వరకు తను పార్టీ ఆశయాలకు, సిద్ధాంతాలకు కట్టుబడి ఉండటంతో పాటుగా తన కుటుంబం మొత్తాన్ని పార్టీ ఆశయాలకు అనుగుణంగా ముందుకు నడిపిన వ్యక్తి బోనగిరి పకీరయ్య అని పేర్కొన్నారు. ఇటువంటి నిబద్ధతగల కమ్యూనిస్టు కోల్పోవడం పార్టీకి తీరని లోటు అని విచారం వ్యక్తం చేశారు.



నివాళులర్పించిన వారిలో పార్టీ త్రీ టౌన్ నాయ కులు బండారు యాకయ్య, తుషాకుల లింగయ్య, త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, వదజినేపల్లి శ్రీనివాసరావు, పత్తిపాక నాగ సులోచన, శీలం వీరబాబు, సత్తెనపల్లి శ్రీను, భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి గురవమ్మతల్లి జాతర

## పలు ప్రాంతాల నుంచి లక్షమందికి పైగా భక్తులు రాక

కారేపల్లి, కెరటం న్యూస్

మండల పరిధిలోని పేరుపల్లి గ్రామంలో ఎఎమంగళవారం ఆరు రోజుల పాటు రేయి పగలు జరగుతది. జిల్లాల నుంచి సుమార్ లక్ష మందికి పైగా ప్రజలు హాజ 5.30గంటలనుంచి పసుపు,కుంకుమలు సమర్పించడం, 72 వివాహం. గ్రామంలో ఊరేగింపు, 9న సాయంత్రం బోనాలు సమర్పణతో జాతర కార్యక్రమం ముగుస్తుంది.



# ఆలస్యం విశ్వనాథం దశదిన కర్మలో పాల్గొన్న మల్లు నందిని

నన్నక కోటయ్య, కెరటం న్యూస్

మధిర నియోజకవర్గం చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో వీడియో జర్నలిస్టు ఆలస్యం అప్పారావు పెద్ద నాన్న ఆలస్యం విశ్వనాథం దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మధిర శాసన సభ్యులు మల్లు భట్టివిక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారితో పాటు మాజీ ఎమ్మెల్సీ టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ గారు, చింతకాని మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు,పెంద్ర అంజయ్య, భూక్యా రాంబాబు నాయక్ తదితులున్నారు.



## గిరిజనేతరులకు పట్టాలు ఇచ్చిన
# అధికారులను సస్పెండ్ చేయాలి
### ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్



కెరటం న్యూస్ ఏప్రిల్ 5 దుమ్ముగూడెం:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూమి పట్టాలు ఆధునీకరణ పేరుతో కొత్త పట్టాలు రైతులకు అందిస్తున్న క్రమంలో దుమ్ముగూడెం మండ లంలో అప్పటి రెవెన్యూ అధికారులు ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించి అవినీతికి పాల్పడి అనేకమంది గిరిజన యాత్రలకు అక్రమంగా పట్టాలు మంజూరు చేశారని ఈ వ్యవహారం పై కూడా సమగ్ర విచారణ జరిపి ఈ అక్రమ పట్టాలు మంజూరు చేసిన అప్పటి తాసిల్దారులు రెవెన్యూ కార్యాలయ అధికారులు సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పాంద్రు హేమ సుందర్ జిల్లా ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు ఆ సంఘం సమావేశం బుధవారం ములకపాడులో డివిజన్ అధ్యక్షులు సోంది మల్లు దొర అధ్యక్షన జరిగింది ఈ సమావే శంలో రాష్ట్ర కార్యదర్శి పాందు హేమ సుం దర్ జిల్లా అధ్యక్షుడు తెల్లం నరసింహారావు దొర సంయుక్తంగా మాట్లాడుతూ ఇప్పటి కైనా జిల్లా కలెక్టర్ ఏజెన్సీ చట్టాలు గుర్తుం చుకొని అవినీతికి పాల్పడి ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా గిరిజనేతరులకి పట్టాలు మంజూరీ చేసిన దుమ్ముగూడెం తహసిల్దారిపై చర్యలు తీసుకొని సస్పెండ్ చేసినందుకు వారికి ధన్య వాదాలు తెలిపారు సంఘం తరపున హర్షం వ్యక్తంచేశారు ఏజెన్సీ చట్టా ఏజెన్సీ చట్టాలను తుంగలోకి తొక్కి అక్రమాలకు పాల్పడ్డ తహ సిల్దార్ పై కేవలం సస్పెన్షన్ వేటు సరిపోదని అతనిపై క్రిమినల్ కేసులు పెట్టాలని విజ్ఞప్తి చేశారు గతంలో దుమ్ముగూడెం పనిచేసిన ఎమ్మార్వోలు (ఎలిజిబెత్ రామ్ నరేష్ వరస రవికుమార్) హాయంలో గిరిజనేతరులకు ఏజె న్సీ చట్టాలు విరుద్ధంగా పట్టాలు మంజూరి చేసి జేపీ నింపుకొని బదిలీ అయ్యారని ప్రస్తావించారు అట్టి అవినీతి పట్టాలపై సమగ్ర విచారణ జరిపించాలని తప్పుడు రికార్డులను బయటపెట్టి ఇదే విధంగా చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులను కోరారు ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి గిరిజనుల పట్టాలు మంజూరు చేయడానికి నిబంధనలు. అడ్డొస్తాయని గిరిజనేతరులకు పట్టాలు చేయడానికి ఏ నిబంధనలు అడ్డు రావుఅని ఏజెన్సీ చట్టాలు ఎవరికి వర్తిస్తున్నాయో ఒకసారి ఆలోచించాలని వారు ప్రశ్నించారు ఏజెన్సీ చట్టాలు ఉల్లంఘించి 18 మంది గిరిజనేతరులకు మంజూరు చేసిన పట్టేదారు పాస్ పుస్తకాలను తక్షణమే రద్దు చేయాలని ఎల్ టి ర్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ గారికి కోరారు అక్రమంగా పట్టాలు పొందిన గిరిజనేత్రుల జాబితాను తయారు చేసి త్వరలోనే కలెక్టర్ కి ఆదివాసి సంక్షేమ పరిషత్తు ఆధ్వర్యంలో అందిస్తామని వారు తెలిపారు ఈ సమావేశంలో నాయకులు తుర్రం వెంకటేశ్వర్లు వెంకటేష్ కురసం మహేష్ అల్లేశ్వరావు కనితి రామకృష్ణ రాజకుమార్ కొమరం సమ్మయ్య శీను వీరయ్య తదితరులు పాల్గొన్నారు

## సీతమ్మ ప్రాజెక్ట్‌లో భూములు కోల్పోతున్న రైతులకు
# నష్టపరిహారం చెల్లించాలి
### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు డిమాండ్



కెరటం న్యూస్ ఏప్రిల్ 5 దుమ్ముగూడెం :

సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ వలన నష్టపోతున్న రైతులకు 2013 భూసే కరణ చట్టం ప్రకారం ఒకటికి మూ డు వంతులు అదానంగా నష్టపరిహారం చెల్లిం చాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు సీతమ్మ ప్రాజెక్టు కరకట్ట నిర్మాణం వల్ల పెద్ద బండి రేవు గ్రామంలో భూములు కోల్పోతున్న ప్రాంతాలను సిపిఎం నాయకుల బృందం బుధవారం సందర్శించింది ఈ భూ ముల పరిశీలన అనంతరం ఆయన మాట్లా డుతూ గుబ్బల మంగి వాగుకి రెండు వైపులా కరకట్ట నిర్మిస్తూ ఉండగా ఈ కరకట్ట నిర్మా ణంలో ఎక్కువమంది ఆదివాసి రైతులు భూము లు కోల్పోతున్నారని మొదటి దపాలో సర్వే చేసిన భూములే కాకుండా అదనంగా కరకట్ట పనులను పెంచి అదనంగా భూములు సేకరిం చడానికి సర్వే చేస్తున్నారని దీనివల్ల అనేక సమస్యలు ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు రెవెన్యూ అధికారులు అవగాహన లేకుండా సర్వే నిర్వహిస్తూ ఒకర భూములను ఒకరికి రాస్తూ అనేక తప్పిదాలు చేస్తున్నారని అన్నారు ఈ భూములను మళ్లీ తిరిగి రీ సర్వే చేయాలని అన్నారు ఇప్పటికే భూములు కోల్పోయిన కొంతమంది గిరిజన రైతులు నష్టపరిహారం రాలేదని భూమి సాగులో ఉన్న రైతులకు రెవెన్యూ అధికారులు చేసిన లోపం వలన సీతమ్మ ప్రాజెక్ట్ నష్టపరిహారం అందడం లేదని ఆయన ఆరోపించారు ఈ భూములను రీ సర్వే చేసి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఇప్పుడున్న రేటుకి అనుగుణంగా మూడింతలు పెంచి నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు రైతులకు న్యాయమైన నష్ట పరిహారం ప్రభుత్వం ఇవ్వని ఎడల రానున్న కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడుతామని హెచ్చరిక చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్ సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య మండల కమిటీ సభ్యులు సోయం వీర్రాజు సోయం కనకరావు నరసింహారావు హరిబాబు సారయ్య బాబురావు తదితరులు పాల్గొన్నారు

## బీఎస్పీ మండలాధ్యక్షుడిగా కంచర్ల సింహాద్రి నియామకం



కెరటం న్యూస్ ఏప్రిల్ 5 దుమ్ముగూడెం

బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులుగా కంచర్ల సింహాద్రి బుధవారం నియమించబడ్డారు దుమ్ముగూడెం మండలం శ్రీనగర్ కాలనీలో బిఎస్పీ మండల సమీక్ష సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు యాసం సిద్ధార్థ పూలే పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బహుజన్ సమాజ్ పార్టీని, ఏనుగు గుర్తును, ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వాన్ని ప్రతి గ్రామానికి, ప్రతి గడపకు తీసుకెళ్లి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అగ్రకుల పేదల అందర్నీ ఏకం చేసి రాజ్యాధికారం వైపు నడిపించాలని తెలియజేశారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కలసి అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. టిఎస్పిఎస్సి, గ్రూప్ వన్, పేపర్ లీకేజీ పదవ తరగతి పరీక్ష పేపర్లు లీకేజీ చేసి ప్రభుత్వంలో ఉన్న పెద్దలు కోట్ల రూపాయలు దండుకుంటూ నిరుపేద నిరుద్యోగులను విద్యార్థులను బలి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రాబోయే బహుజన రాజ్యంలో ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో నిరుద్యోగులకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని ఉన్నారు అనంతరం నూతన కమిటీ ఎన్నుకొగా బహుజన సమాజ్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడిగా కంచర్ల సింహాద్రి, ఉపాధ్యక్షుడిగా – సొంది వెంకట్రాజు, మండల ప్రధాన కార్యదర్శి – కొప్పుల నారాయణ, కార్యదర్శి గా– పొడుతూరి రవీంద్ర ప్రసాద్, ట్రెజరర్ గా కనుకు సాగర్ లను నియామకం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ట్రెజరర్ కొప్పుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

కెరటం న్యూస్, ఏప్రిల్ 5 దుమ్ముగూడెం::

మండలంలోని రామచంద్రపురం క్రాస్ రోడ్ వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎదురెదురుగా వస్తున్న ఇరు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి ఈ ఘటనలో రామచంద్రపురం గ్రామానికి చెందిన కల్లూరి ప్రసన్నకుమార్ జంపన్న చతిస్గడ్ రాష్ట్రం ధరంపేట గ్రామానికి చెందిన తెల్లం సమ్మయ్యకు గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని హుటాహుటిన మొలకపాడు ప్రాథమిక వైద్య కేంద్రానికి తరలించి చికిత్స అందించారు. తీవ్ర గాయాలైన కల్లూరి ప్రసన్నకుమార్ ను మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా హాస్పిటల్ కు తరలించారు.



## ప్రజా చైతన్యయాత్రను జయప్రదం చేయండి: సీపీఐ

కెరటం న్యూస్ ఏప్రిల్ 5 దుమ్ముగూడెం:



ప్రజలను చైతన్యపరుస్తూ మతోన్మాద శక్తుల పట్ల అప్రమత్తం చేస్తూ భవిష్యత్తు పోరాటాలకు కార్యకర్తలను సిద్ధం చేసేందుకు ఈనెల 14 నుంచి సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రను నిర్వహించనున్నట్లు ఆ యాత్రను ప్రజలు జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం నర్సాపురంలో తాటిపూడి రమేష్ అధ్యక్షతన ముఖ్య కార్యక ర్తల సమేశం నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని లౌకికవాదానికి బిజెపి తూట్లు పొడుస్తుందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో పొత్తులో భాగంగా భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరైనప్పడికి కార్యకర్తలంతా గెలుపు కోసం పోరాడాలన్నారు . రాష్టంలో పొత్తులు ఉన్నప్పటికీ ప్రజా సమస్యల పట్ల నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు. ఏజెన్సీలో అటవీ హక్కుల చట్టం ద్వారా పోడు భూములకు పట్టాలు ఇస్తానన్న హామీతో ప్రజల కొరకు బిఆర్ఎస్ తో పొత్తు కుదుర్చుకునే అవకాశం ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. మరో సారి బిజెపి అధికారంలోకి పంపితే ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేసే ప్రజల సొమ్మంతా కార్పొరేట్ శక్తులకి దారాదత్తం చేస్తూ దేశ పాలన మొత్తం ఒక్కరి ఇద్దరు చేతుల్లో కీలుబొమ్మలాగా కొనసాగుతున్న మోడీ ఇంటికి పంపాలని అన్నారు. ప్రజా సమస్యలపై సిపిఐ ఆధ్వర్యంలో మరిన్ని పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్య వర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ జిల్లా సమితి సభ్యులు కుంజా శ్రీనివాసరావు సొసైటీ చర్మన్ కిలిమి ఎల్లారెడ్డి, బొల్లోజు వేణు , ఎంపీటీసీ కుంజా కనకరత్నం, రామచందర్ పాయం చలపతి ,పాయం రాజు, మడక ముత్తయ్య దేగల బజారు , మట్ట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## కొత్త పట్టాలు మంజూరీలో అక్రమాలపై సీబీసీఐడీ విచారణ జరపాలి

కెరటం న్యూస్ ఏప్రిల్ 5 దుమ్ముగూడెం:



ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించి ఇతరులకు పట్టాలు జారీచేసిన తహశీల్దార్ పై జిల్లా కలెక్టర్ శ్రీ అనుదీప్ సస్పెండ్ చేయటంపై దుమ్ముగూడెం టిడిపి మండల అధ్యక్షులు కొమరం దామోదర్ రావు బుధవారం హర్షం వ్యక్తం చేసారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం థరణీ పేరిట 2018సం”లో కొత్తపట్టాల జారీ ప్రక్రియ లో అనేక అక్రమాలపై కూడా సి.బి.సి.ఐ.డి.తో ఎంక్వయిరీ చేయించి అక్రమార్కులపై కొరడా ఝుళిపించాలని ఆయన అన్నారు తెలుగు దేశం ఎస్.టి.సెల్ మహబూబ్ బాద్ పార్లమెంటు నియోజకవర్గ కార్యదర్శి కొమరం దామోదర రావు డిమాండ్ చేశారు. పట్టాలమార్పిడికోసం గిరిజనులు కార్యాలయానికి వస్తే నీతండ్రి,లేదా,తల్లి చనిపోతే నే పట్టాలు చేసి ఇస్తామంటూ ఆదివాసి గిరిజనులను అనేక సంవత్సరాలుగా తిప్పిస్తూ మొండిచెయ్యి చూపిస్తున్న అధికారులు,,గిరిజనేతరులకు మాత్రం నెలల లోపులోనే పట్టాలు ఎలా జారీచేస్తున్నారని. వీటిపై సమగ్ర దర్యాప్తు చేయాలని, భద్రాచలం పట్టణంలో 1/70చట్ట ఉల్లంఘన పై కూడా కలెక్టర్ పూర్తి దృష్టి సారించాలాని విజ్ఞప్తి చేశారు ఇప్పటికైనా గిరిజన సంఘాల నాయకులు ఈవిషయాలపై స్పందించి,ఒకటిగా కలిసి ఉద్యమించాలని పిలుపునిచ్చారు.